క్లుప్తంగా

రిటైర్డ్ హెచ్‌ఎంకు సన్మానం



సన్మానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: విద్యాబోధన చేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులేనని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని కుంటాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న దేగావత్ రోజా భీంరావ్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని మంగళవారం పాఠశాలలో నిర్వహించారు. దేగావత్ భీంరావ్‌ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. నానక్ సింగ్, తిరుమల్ గౌడ్, దేవేందర్ రెడ్డి, సురేందర్, గులాబ్ తదితరులు పాల్గొన్నారు.

కుచిర్యాల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

బోథ్: మండలంలోని కుచిర్యాల గ్రామంలో మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో గల జగదాంబ దేవి సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, స్వామి, శ్రీనివాస్, సురేందర్, ప్రశాంత్, రూపుచంద్, రవి, సుదీర్, అభిలాష్, రమణగౌడ్, ప్రవీణ్, బాపురెడ్డి, సోమేశ్, రమణ, చిన్నయ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మందిరంలో పూజలు

ఇంద్రవెల్లి: మండలంలోని ఏమాయికుంట హనుమస్ ఆలయంలో ఆదిలాబాద్‌కు చెందిన బాలాజీ మహరాజ్ ఆధ్వర్యంలో హనుమన్ దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పలువురు హనుమస్ దీక్ష స్వీకరించారు. తహరే గణేశ్, ఆరెల్లి రాజలింగు, జాదవ్ లఖన్ తదితరులు ఉన్నారు.

నీటి ఎద్దడి కట్టడికి సమష్టిగా పనిచేయాలి

కైలాస్‌నగర్: రాబోయే రెండు నెలల పాటు సమష్టిగా పనిచేస్తూ పట్టణంలో నీటిఎద్దడి లేకుండా చూడాలని ఆదిలాబాద్ మున్సిపల్ ఇంజనీర్ పేరిరాజు అన్నారు. మున్సిపల్ నీటి సరఫరా విభాగంలో పనిచేసే లైన్‌మెన్‌లు, పంప్ ఆపరేటర్లు, లీకేజీ గ్యాంగ్‌మెన్‌లతో మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ధార్మిక్‌నగర్‌లో శబరిమాత భక్తుల పాదయాత్ర



భక్తులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్న బలరాం జాదవ్

నేరడిగొండ: లోక కళ్యాణార్థం శబరిమాత భక్తులు చేపట్టిన పాదయాత్రకు మండలంలోని ధార్మిక్‌నగర్‌లో తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ స్వాగతం పలికారు. శ్రీరామనవమి పురస్కరించుకొని ఏటా బోథ్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన శబరిమాత భక్తులు పాదయాత్ర నిర్వహిస్తారు. కాలినడకన కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి గ్రామంలో వెలసిన శబరిమాత ఆలయాన్ని దర్శించుకుంటారు. బలరాం జాదవ్ తన స్వగ్రామంలో వారికి పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. భక్తులు బలరాం జాదవ్ ఇంట్లో కొంతసేపు సేద తీరిన అనంతరం పాదయాత్ర ప్రారంభించారు.

గమ్యం తెలిపేది ఇలాగేనా..!



కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణం మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే వాహనదారులకు నిజామాబాద్, నిర్మల్ ప్రధాన పట్టణాల దూరం తెలిపేలా రోడ్డుపై ఏర్పాటు చేయాల్సిన బోర్డును ఆర్‌అండ్‌బీ అధికారులు గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేశారు. గత కొన్ని నెలలుగా గెస్ట్‌హౌస్‌లోనే ఉంచడంతో దాన్ని చూసిన వారు వాహనాల గమ్యస్థానం తెలిపేది ఇలాగేనా అంటూ చర్చించుకోవడం గమనార్హం. ఆర్‌అండ్‌బీ అధికారుల నిర్వాకానికి ఈచిత్రం నిదర్శనంగా నిలుస్తోంది.

పత్తా లేని పశువుల బీమా



పాడి పశువులు

- నష్టపోతున్న రైతులు
- పట్టించుకోని పాలకులు

తలమడుగు: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయన్న మాటలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. గతంలో పాడి పశువులు అనారోగ్యం బారిన పడి, ఇతర కారణాలతో మృతిచెందితే బీమా సౌకర్యం ఉండేది. దీంతో పాడి రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సాంతన లభించేది. పాడి పశువులకు బీమా సౌకర్యం వల్ల ఆయా సంస్థల నుంచి అంచనా ఆధారంగా రూ.50వేల వరకు పరిహారం వచ్చేది. కానీ ప్రస్తుతం ప్రభుత్వం పశువులకు ఎలాంటి బీమా సౌకర్యం కల్పించకపోవడంతో పశువులు మృతిచెందితే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

బీమా కల్పించాలని డిమాండ్..

తలమడుగు మండలంలో దాదాపు 16వేల పశువులు ఉన్నాయి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకానికి ప్రభుత్వం మొదటిసారి బీమా సౌకర్యం కల్పించింది. కానీ తర్వాత యాదవులకు పంపిణీ చేసిన గొర్రెల బీమా గడువు ముగిసిన తర్వాత రెన్యువల్ చేయకపోవడంతో గొర్రెలకు కూడా ప్రస్తుతం బీమా లేకుండా పోయింది. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలతో పాటు రైతుల వద్ద ఉన్న గేదెలకు, పశువులకు సైతం ప్రభుత్వం ఇదివరకు లాగా 50శాతం నిధులు కేటాయించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

పాడి పరిశ్రమే జీవనాధారం..

మండలంలో ఉమ్రి, కోసాయి, పల్లి, ఝరి, ఉండం, కూచలపూర్ తదితర గ్రామాలలో రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమనే జీవనాధారం చేసుకుని రైతులు జీవనం సాగిస్తున్నారు. రైతులు వ్యవసాయంతో పాటు గేదెలు, ఆవులు ఇతర పశువుల పెంపకం చేపడుతున్నారు. మండలంలోని గ్రామాల నుంచి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైరీలకు, జిల్లా ప్రజలకు పాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు.

బీమా సౌకర్యం కల్పించాలి



పాడి ఆవులు, గేదెలతో పాటు ఎద్దులకు కూడా బీమా సౌకర్యం కల్పించాలి. గతంలో బీమా సౌకర్యం ఉండడంతో రైతులకు ఇబ్బంది ఉండేది కాదు. ప్రస్తుతం బీమా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.
– పద్మాకర్‌రెడ్డి, రైతు

ప్రభుత్వం నిలిపివేసింది..

గతంలో ఉన్న బీమా పథకాన్ని ప్రభుత్వం నిలిపివేసింది.దీంతో పాడిరైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు ప్రభుత్వ జనరల్ బీమా సౌకర్యం ఉండేది. ఆరేళ్లుగా ఈ పథకం నిలిపివేశారు. ఈ బడ్జెట్‌లో కూడా బీమాకు నిధులు కేటాయించలేదు.
– శ్రీకాంత్, ఇన్‌చార్జి పశువైద్యాధికారి, తలమడుగు

ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే బొజ్జు



రోగుల వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం అర్ధరాత్రి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఓ రోగి ఆరోగ్యం కొంత విషమంగా ఉండడంతో వెంటనే మెరుగైన వైద్యం కోసం వైద్యులతో మాట్లాడి అంబులెన్స్‌లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. రోగులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వైద్యులకు సూచించారు. ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తం, వైస్ చైర్మన్ మారుతి, పార్టీ నాయకులు ఉన్నారు.

సన్న బియ్యం పంపిణీ..

ఉట్నూర్ మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణం2 లో ఎమ్మెల్యే వెడ్మబొజ్జు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు కాంబ్లే బాలాజీ గత కొంత కాలంగా థైరాయిడ్ వ్యాధితో బాధపడుతుండగా బాధితుడికి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఎమ్మెల్యేను కలిసిన జేఏసీ నాయకులు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం ఉట్నూర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు వివరించారు. ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ ద్వారానే వేతనాలు చెల్లించాలని, మహిళలకు వేతనం కూడిన ప్రసూతి సెలవు ఇవ్వాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

ఇచ్చోడ: రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న వారు సైతం నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ వరకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

తాంసి: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు గడువు పెంచిందని ఎంపీడీవో గడ్డం మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్‌లో ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

వ్యవసాయ అధికారుల ఫోన్ నంబర్లు

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా వ్యవసాయ అధికారుల సెల్ నంబర్లు మారాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు పనిచేసిన ఫోన్ నంబర్లు పని చేయమని, కొత్త నంబర్లను రైతులు సంప్రదించాలని పేర్కొన్నారు.

అధికారి	సెల్‌నంబర్	అధికారి	సెల్‌నంబర్
జిల్లా వ్యవసాయ అధికారి	8977742697	భీంపూర్ మండల ఏఓ	8977742909
ఏడీ	8977742698	ఇచ్చోడ మండల ఏఓ	8977742910
సాంకేతిక అధికారి-1	8977742854	గుడిహత్నూర్ మండల ఏఓ	8977742911
సాంకేతిక అధికారి-2	8977742855	ఇంద్రవెల్లి మండల ఏఓ	8977742912
సాంకేతిక అధికారి-2	8977742856	సిరికొండ మండల ఏఓ	8977742913
పరిపాలన అధికారి	8977742857	తలమడుగు మండల ఏఓ	8977742914
ఆదిలాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్	8977742858	తాంసి మండల ఏఓ	8977742920
బోథ్ సహాయ సంచాలకులు	8977742859	ఉట్నూర్ మండల ఏఓ	8977743059
ఇచ్చోడ సహాయ సంచాలకులు	8977742860	ఏడీ మట్టి ఆదిలాబాద్ నమూన కేంద్రం	8977743060
ఆదిలాబాద్ రూరల్ మండల ఏఓ	8977742879	ఆదిలాబాద్ జీవనియంత్రణశాల ఏఓ	8977743061
ఆదిలాబాద్ అర్బర్ ఏఓ	8977742880	ఆదిలాబాద్ జీవనియంత్రణశాల ఏఓ	8977743062
బేల మండల ఏఓ	8977742881	ఆదిలాబాద్ మట్టినమూన కేంద్రం ఏఓ	8977743063
భోరజ్ మండల ఏఓ	8977742882	ఆదిలాబాద్ మట్టినమూన కేంద్రం ఏఓ	8977743064
గాదిగూడ మండల ఏఓ	8977742883		
జైనథ్ మండల ఏఓ	8977742889		
నార్నూర మండల ఏఓ	8977742890		
బజార్‌హత్నూర్ మండల ఏఓ	8977742906		
బోథ్ మండల ఏఓ	8977742907		
నేరడిగొండ మండల ఏఓ	8977742908		

శ్రీపౌరాదేవి దివ్యక్షేత్రానికి తరలిన భక్తులు



ఆదిలాబాద్: పాదయాత్రగా వెళ్తున్న సేవాలాల్ దీక్షాదారులు

ఆదిలాబాద్: మహారాష్ట్రలోని శ్రీ పౌరాదేవి ఆలయానికి నార్నూర్ మండల కేంద్రం నుంచి ప్రారంభమైన సేవాలాల్ దీక్షదారుల పాదయాత్ర మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. భారీ సంఖ్యలో చేరుకున్న భక్తులు 200 కిలోమీటర్ల వరకు పాదరక్షలు లేకుండా పాదయాత్రగా వెళ్లనున్నారు. దీక్షాదారుల కోసం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహరాజును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

పౌరాదేవికి భక్తుల పాదయాత్ర

ఇచ్చోడ: మండలంలోని దాబా కే నుంచి మంగళవారం ఉదయం ఆడేశివరాం, కిషన్‌మహరాజ్, గుణవంత్‌రావు, విలాస్, సాయితేజ్ ఐదుగురు సేవాలాల్ దీక్షలు తీసుకున్న భక్తులు మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ఉన్న పౌర దేవి వరకు పాదయాత్రగా బయలుదేరారు. దాదాపు 280 కిలోమీటర్లు కాలినడకన కాళ్లకు చెప్పులు లేకుండా వెళ్లి ఈనెల 6న శ్రీరామనవమి రోజు పౌరాదేవికి చేరుకుంటామని తెలిపారు.



ఇచ్చోడలో..

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఇచ్చోడ: గోండి ధర్మ గురువు హీరాసుక లింగో జెండాను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రధాన్ పురోహిత్ బోథ్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గేడం నగేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎస్సై తిరుపతికి అందజేశారు. నాయకులు ఉయికే గంగాధర్, గణేశ్, ఉత్తం, శ్రీహరి, అశోక్, శ్రీనివాస్, బళిరాం, జంగుబాబు తదితరులు ఉన్నారు.

నార్నూర్: గోండి ధర్మ గురువు హీరాసుక లింగో జెండాను ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా దేవస్థానం సమీపంలో తగలబెట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రధాన్ సమాజ్ రాంపూర్ గ్రామ పటేల్ సిడం రాంచందర్ డిమాండ్ చేశారు. మంగళవారం గాదిగూడ మండలంలోని రాంపూర్‌లో ప్రధాన్ సమాజ్ ప్రత్యేక సమావేశమై ఘటనపై చర్చించారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మాజీ సర్పంచ్ ఆత్రం వామన్, సమాజ్ పెద్దలు గేడం ఆనందరావు, మేస్రం దత్త, మేస్రం పురుషోత్తం, అర్క జ్ఞానేశ్వర్, గేడం సీతారాం, వేరే కుమ్ర సంబాజీ తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై తిరుపతికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



నేరడిగొండ: సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ: రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ పెంట వెంకటరమణ, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గులాబ్, ప్రతాప్, సంతోష్ తదితరులు ఉన్నారు.

బోథ్: మండల కేంద్రంలో గల షాపు నం.5లో నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఇంద్రవెల్లి: ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రారంభించారు. మండల కేంద్రంలో ఏఎంసీ చైర్మన్ ముఖడే ఉత్తం, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌లు కార్యక్రమాన్ని ప్రారంభించగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ప్రేమ్‌నివాస్, ఆర్ఐ మెస్రం లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ మసుద్, సుంకట్‌రావ్, జహీర్, జితేందర్, పవార్ దుదిరామ్ తదితరులు ఉన్నారు.

ఇచ్చోడ: మండలంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోకస్‌మన్నూర్‌లో కాంగ్రెస్ నాయకులు పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. శివకుమార్, పంచాయతీ కార్యదర్శి మహేందర్, డీలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జైనథ్‌లో ప్రారంభిస్తున్న తహసీల్దార్ నారాయణ

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): జైనథ్ మండలంలోని అన్ని గ్రామాల్లో గల చౌకధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు తహసీల్దార్ ఆత్రం నారాయణ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో మంగళవారం ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ రూకేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, వెంకన్న యాదవ్, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీలో భాగంగా మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీని తహసీల్దార్ తుకారం ప్రారంభించారు. ఎస్సై శివరాం, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: పేద వారి కడుపు నింపడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలం సాకెరబి, పెర్కగూడ గ్రామాల్లో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకుల వాగ్వాదం



వాగ్వాదానికి దిగుతున్న నాయకులు

నార్నూర్: మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు వాగ్వాదానికి దిగారు. అర్హులైనా పేదలకు కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 5కిలోల బియ్యం అందిస్తుందని, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి బీజేపీ నాయకులను ఎందుకు పిలవడం లేదని బీజేపీ మండలాధ్యక్షుడు భిక్షపతిరాథోడ్ కార్యకర్తలతో కలిసి ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తుందన్నారు. ఇరుపార్టీల నాయకులు ఆందోళనకు దిగడంతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఈతకు వేళాయె..!

ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గల స్విమ్మింగ్‌పూల్ నిర్వహణకు ఇటీవల టెండర్లు నిర్వహించి కొత్త కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఎండల తీవ్రత పెరగడం, స్విమ్మింగ్‌కు వచ్చేందుకు ఔత్సాహికులు సిద్ధంగా ఉండటంతో అందుకు అనుగుణంగా స్విమ్మింగ్‌పూల్‌ను తయారు చేస్తున్నారు. చిన్నారులు ఎంత లోతు వరకు దిగాలనే విషయాన్ని తెలిపేలా సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు ఎండ వేడిమి తగలకుండా ప్రత్యేకషెడ్ నిర్మిస్తున్నారు.
– సాక్షి స్టాఫ్‌ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్



స్విమ్మింగ్ పూల్‌లో రంగులు వేస్తున్న కార్మికులు



పాత నీటిని తొలగిస్తున్న సిబ్బంది



లోతు తెలిపేలా ఏర్పాటు చేసిన సూచికలు